

## అంశం5 : జీవవైవిధ్య చట్టంలోని ఏబిఎస్ నిబంధనల అమలును బలోపేతం చేయడం కోసం సామర్థ్యం పెంపు

**కార్యకలాపాలు:**

1. సంప్రదింపు నైపుణ్యాలపై శిక్షణలను నిర్వహించడం
2. ఎబిఎస్ ఒప్పందాలతో ఆర్థిక సంభావ్యత విలువను అనుసంధానం చేయడంపై జాతీయ స్థాయి శిక్షణలను నిర్వహించడం
3. ఎబిఎస్ అంశాలపై జీవవైవిధ్య యాజమాన్య కమిటీల(బిఎంసి) కోసం శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం.
4. విభిన్న మంత్రిత్వశాఖలు అంటే వాణిజ్యం, వ్యవసాయం, వర్తకం, పరిశ్రమలు, గిరిజన వ్యవహారాలు, శాస్త్ర సాంకేతికవిజ్ఞానం, పేటేంట్ కార్యాలయం, కస్టమ్స్ ఆఫీసు, మొక్కల వంగడాల సంరక్షణ, రైతుల హక్కుల ప్రాధికారసంస్థ వంటి వాటికోసం పునశ్చరణ వర్కు షాపులను నిర్వహించడం.
5. ఏబిఎస్ అంశాలపై ఆన్‌లైన్ కరిక్యులంను అభివృద్ధి పర్చడం
6. ప్రయివేటురంగం, మీడియా, ఐపిఆర్ వృత్తినిపుణులు, ఎన్‌బిఏ, ఎస్‌బిబిలు, బిఎంసిల సిబ్బంది కోసం ఏబిఎస్ నిబంధనలపై వర్కుషాపులను నిర్వహించడం.

## అంశం6 : ప్రజాఅవగాహనను పెంచడం, చైతన్యపరిచే కార్యక్రమాలు

**కార్యకలాపాలు:**

1. ఉపకరణాలు, పద్ధతులు, మార్గదర్శకాలు, ప్రణాళికలతో ఇమిడివున్న మెటీరియల్‌ను స్థానిక భాషలో అభివృద్ధి పర్చడం.
2. సంబంధిత స్థానిక భాషలలో సమాచార వ్యాప్తిని అభివృద్ధి పర్చడం.
3. సమాచార మార్పిడిని మెరుగుపర్చడానికి, భాగస్వామ్యుల మధ్య అనుభవాలను పంచుకోవడం కోసం ఎంపిక చేసిన బిఎంసిలు, ఎన్‌బిబిల ఎక్ఛేంజ్ సందర్శనలను నిర్వహించడం

## తదుపరి సమాచారం కోసం:


**స్టేట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్**
UNEP-GEF-MoEF-ABS PROJECT
**ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి, హైదరాబాద్**
ఇ-మెయిల్ : sailubiodiversity@gmail.com
వెబ్‌సైట్ : http://apbiodiversity.ap.nic.in



Issued by **ANDHRA PRADESH STATE BIODIVERSITY BOARD, HYDERABAD.**


जहाँ है हरियाली ।
वहाँ है खुशहाली ॥

2006

सत्यमेव जयते

UNEP

gef

# జీవవైవిధ్య చట్టం, నియమావళి దాని వినియోగం, ప్రయోజన పంపకం నిభంధనలపై కేంద్రీకరణతో అమలును బలోపేతం చేయడం.

## ప్రాజెక్టు గురించి.

అంతర్జాతీయ పర్యవరణ కార్యాక్రమం (యుఎన ఇపి), కేంద్రప్రభుత్వ పర్యావరణ అడవుల మంత్రిత్వశాఖ (ఎంఓఇఎఫ్) మద్ధతుతో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బిఏ) వినియోగం, ప్రయోజన పంపకం (ఎబిఎస్) పై ప్రపథమ ప్రపంచ పర్యావరణ సౌలభ్యం (జిఇఎఫ్) జాతీయ ప్రాజెక్టును అమలుపరస్తున్నది. ప్రయోజన పంపకాన్ని నిర్ధారించేందుకు సముచిత పరిశోధన పద్ధతులను వినియోగిప్తూ స్థానిక, రాష్ట, జాతీయ స్యాయిలలో వున్న జీవవనరుల ఆర్థిక విలువను మదింపుచేసి పరిమాణాన్ని నిశ్చయించడం ప్రాజెక్టు ఉద్దేశంగా ఉంది. ఇది 2002, జీవవైవిధ్య చట్టం 2004, దాని నియమావళిని చక్కగా అమలు పర్చడంలోను, సంరక్షణ కార్యచరణను ప్రాధాన్యకీకరించడం పై జాతీయ నిర్ణయకర్తల అవగాహనకు దోహదపడుతుంది.

**భారతదేశంలో వినియోగం, ప్రయోజన పంపకం ఒప్పందాలను అమలుపర్చడం ద్వారా జీవవైవిధ్య సంరక్షణను సాధించడానికి వీలుగా జీవవైవిధ్యచట్టం, 2002, నియామావళి, 2004ను సమర్ధవంతంగా అమలు పర్చేందుకు భాగస్వామ్యుల యొక్క సంస్థాగత, వ్యక్తిగత, దైహిక సామార్థ్యాలను పెంచడం ప్రాజెక్టు లక్ష్యం.**

ఏబిఎస్ నిబంధలను సాకారం చేసుకోవడం కోసం ముందస్తు అవగాహన సమ్మతి (పిఐసి), పరస్పర అంగీకార నిబంధనలు (ఎంఏటి), మెటీరియల్ ట్రన్సఫర్ ఎగ్రిమెంటు (ఎమ్‌టిఎ), ప్రయోజన పంపక ఒప్పందాలు పై ఇతర విషయలతోపాటు ఉపకరణాలు, పరిశోధన పద్ధతులు, మార్గదర్శకాలు, ప్రణాళికా అంశాలను అభివృధి పర్యడంలో ప్రాజెక్టులు సహాయ పడుతుంది. జీవవనరులు ఆర్థిక విలువ ఆధారంగా వినియోగం ప్రయోజన పంపకపు నిబంధనలపై భాగస్వామ్యుల విధాన చర్యలను సులభతరం చేస్తూ, మెరుగుపరుస్తుంది.

మూడు సంవత్సరాల ప్రాజెక్టు కాలపరిమితి కాలంలో, ఎంపికచేసిన రాష్ట్రాల వద్ద ఎబిఎస్ సామర్థ్యంతో జీవవెవిధ్యంపై ఒక డేటాబేస్‌ను అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఇది జీవవెవిధ్య సామర్థ్యంపై అవగహన చేసుకోవడంలోను, అన్ని స్థాయిలలో చక్కటి సంప్రదింపుల నైపుణ్యలకు వీలు కల్పించడంలోను దోహదపడుతుంది. ఏబిఎస్ నిబంధనలపై విధానం, నియంత్రణా ప్రణాళికలకు, జాతీయ, రాష్ట, స్థాయిలలో జీవవైవిధ్య నిధుల వృద్ధి, బలోపేతానికి తగిన అనుసంధానలను, వినూత్న ఆర్థిక సమీకరణ యంత్రంగాలను అభివృద్ధి పర్చడం జరుగుతుంది.చట్టంలోని ఎబిఎస్ అంశాలన్ని బలోపేతం చేయడనికి ఎబిఎస్‌తో వ్యవహరించే కార్యక్రమాలలో ప్రజా అవగాహన, భాగస్వామ్యాన్ని, ప్రజలు, ఎన్‌జిఓలు, ప్రవేటు రంగం భాగస్వామ్యం కోసం రాష్ట్ర స్థాయి వేదికలను ఏర్పాటు చేయడాన్ని అభివృద్ధి చేయడమవుతుంది. ఇది చట్టంలోని ఎబిఎస్ నిబంధనలనను అమలుపర్చడంలో బహుళ భాగస్వామ్యుల ప్రమేయాన్ని కలిగి వుండేలా చూడడంతో పాటుగా కార్యకలాపాలను చక్కగా సమన్వయపర్చడంలో దోహదపడుతుంది.

## ప్రాజెక్టును అమలుపరుస్తున్న రాష్ట్రాలు.

రాష్ట్రాలలోగల జీవావరణ ప్రాముఖ్యత ఆధారంగా ప్రాజెక్టు స్థలాలను ఎంపిక చేయడమయింది. ప్రాజెక్టును అమలు పరుస్తున్న రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్ (దక్కన్‌పీఠభూమి, తూర్పుకనుమలు): గుజరాత్ (శుష్క, పాక్షికశుష్క జీవావరణ వ్యవస్థ) హిమాచల్‌ప్రదేశ్ (ఉష్ణమండల, ఉప ఉష్ణమండల పొడి వెడల్పు ఆకు ఆడవుల లక్షణాలుగల పశ్చిమ హిమాలయలు. సిక్కిల (సూదిమొన ఆకులు గల అడవులు సంవృద్ధిగావున్న తూర్పు హిమాలయాలు) మరియు పశ్చిమ బెంగాల్ (మడ ఆడవుల జీవావరణ వ్యవస్థ)







## అమలు పరుస్తున్న సంస్థలు:

బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా (బిఎస్ఐ), జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జెడ్ఎస్ఐ) ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాలు పర్యావరణ పరమయిన న్యాయ, బప్పందాల (యుఎన్ఇపిజ/ డిఇఎల్సి) డివిజను, ఐక్యరాజ్యసమితి విశ్వవిద్యాలయము ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్సుడు స్టడీస్ (యుఎన్యు - ఐఎఎస్) మరియు ప్రపంచ పర్యావరణ సౌలభ్యం (జిఇఎఫ్) వంటి భాగస్వామ్య ఏజన్సీలతో ఐదురాష్ట్ర జీవవైవిధ్య మండళ్ల (ఎస్‌బిబిలు) సహకారంతో ఎన్‌బిఎ ప్రాజెక్టును అమలు పరుస్తుంది

## ప్రాజెక్టులోని అంశాలు, కార్యకలాపాలు.

### అంశం1: అడవి, వ్యవసాయ, మాగాణీభూములు వంటి ఎంపికచేసిన జీవావరణ వ్యవస్థలతో ఎబిఎస్, వాటి విలువమదింపు కోసం కలిగివున్న సామర్థ్యంతో జీవవెవిధ్యాన్ని గుర్తించడం.

**కార్యకలాపాలు:**

1. ఎబిఎస్ కోసం కలిగివున్న సామర్థ్యంతో అడవి, వ్యవసాయం, మాగాణీభూమి జీవావరణ వ్యవస్థలలో జీవవైవిధ్య విలువను మదింపు చేయడంకోసం ప్రామాణీకరించిన ఆర్థిక విలువ మదింపు విధానాలను అభివృద్ధి పర్చడం
2. విలువ మదింపు పరిశోధనా పద్ధతి అవగాహన చేసుకోవడం దానిని విధాన నిర్ణయంలో ఉపయోగించడం పైన జాతీయ, రాష్ట్రస్థాయి వర్కు షాపులు నిర్వహించడం.
3. ఎబిఎస్ అనుమతులపై నిర్ణయించడంలో ఆర్థికవిలువ మదింపును ఉపయోగంచడంపైన పరిశోధనా పద్ధతి మార్గదర్శకాన్ని అభివృద్ధి పర్చడం.
4. ఎబిఎస్ ఒప్పందాలను ఖరారు చేయడంలో ఆర్థిక విలువ మదింపు సమాచారం వుండే డేటాబేస్‌ను అబివృద్ధి పర్చడం.

### అంశం2:- జీవవైవిధ్య చట్టంలోని ఏబిఎస్ నిబంధనలను అమలు పర్చడం కోసం ఉపకరణాలు, పరిశోధనా పద్ధతులు,మార్గదర్శకాలు, ప్రణాళికలను అబివృద్ధి పర్చడం.

**కార్యకలాపాలు:**

1. ప్రస్తుతంవున్న పిఐసి, ఎంఎటి, ఎంటిఏ, ప్రయోజన పంపక బృందాలలో గల లోపాల విశ్లేషణను చేపట్టడం.
2. జాతీయ, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో పిఐసి, ఎంఎటి, ఎంటిఏలు., ప్రయోజన పంపక యంత్రాంగాల పై మార్గదర్శకాలను అభివృద్ధి పర్చడం.
3. సంప్రదింపుల నైపుణ్యాలు, ప్రయోజన పంపక బృందాలు, మేధోసంపత్తి హక్కు (ఐపిఆర్) సంరక్షణ, సంప్రదాయక పరిజ్ఞానం ప్రయోగ పత్రరచన పై శిక్షణను అభివృద్ధిపర్చి, శిక్షణను ఇవ్వడం.
4. చట్టాన్ని అమలు పర్చేందుకు ప్రయోజన పంపకం నియంత్రణ ప్రణాళికలను అభివృద్ధి పర్చడం.
5. ఎబిఏస్‌కు సంబంధించి చట్టంలోని నిబంధనల అమలులో సహాయపడటానికి సాంకేతిక మద్దతు బృందాన్ని ఏర్పాటు చేయడం.
6. ప్రజా జీవవైవిధ్య రిజిస్టరును అభివృద్ధి పర్యడం.

### అంశం-3: ఎబిఎస్ పై ప్రయోగాత్మక ఒప్పందాలు

**కార్యకలాపాలు:**

1. ఎబిఎస్‌కు సంబంధించి జీవవైవిధ్య చట్టం, నియామావళిపై మార్గదర్శక నియమ సంపుటిని అభివృద్ధి పర్చడం.
2. ఎబిఎస్ అంశాలపై రంగం వారీగా నిర్దిష్ట మార్గదర్శకాలను అభివృద్ధి పర్చడం.
3. వివిధ స్థాయిలలో ప్రయోజన పంపకంపై అమలు అభిమతాలను అభివృద్ధి పర్చడం.
4. సంప్రదింపులు జరిపి, ఎబిఎస్ ఒప్పందాలను ఖరారుచేయడం.
5. నిధులను వినియోగించుకోవడం కోసం అభిమతాలతో పాటు జీవవైవిధ్య నిధులను ఖాయపర్చడం.

### అంశం 4 : స్థానిక, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఏబిఎస్ నిబంధనలకు సంబంధించి విధానం, నియంత్రణ ప్రణాళిక(లు) అమలు పర్చడం, తద్వారా అంతర్జాతీయ ఏబిఎస్ విధాన అంశాలకు సహాయపడటం.

**కార్యకలాపాలు:**

1. విధానం, నియంత్రణ అంశాలు చట్టం పరిధిలోపు ఏబిఎస్ నిబంధనల అమలు కోసం అవగాహన కల్పన అంశాలపై లోపాల విశ్లేషణను చేపట్టడం.
2. చట్టం పరిధిలోపు ఏబిఎస్ నిబంధనలను సమర్థవంతంగా సాకారం చేసుకోవడంపైన అంతర్ మంత్రిత్వశాఖల స్థాయి వద్ద సంభాషణలకు వీలు కల్పించడం
3. ఏబిఎస్ అంశాలపై రంగంవారీగా సహాయాలు, ప్రభావాలపై మార్గదర్శకాన్ని అందించేందుకు అంతర్ రంగ టాస్క్ ఫోర్సులను ఏర్పాటుచేయడం.
4. ఎబిఎస్‌పై ప్రాసెస్ డాక్యుమెంటేషను మాన్యువలును అభివృద్ధి పర్చడం.
5. ఇతర దేశాల వారీతో అనుభవాలు, సమాచారాన్ని పంచుకోవడం.



